# ఆంధ్రప్రదేశ్ రివైజ్డ్ పెన్షన్ రూల్సు - 1980

**అర్హదాయక సర్వీసు :** 18 సం॥ల వయస్సులోపు చేసిన సర్వీసు, అనారోగ్యం లేదా ఉన్నత విద్య కారణాలుకాక ఇతర కారణాలపై మంజూరైన జీతనష్టపు సెలవులో 36 నెలలకు మించిన కాలము, శిక్షగా నిర్ణయించిన సస్పెన్షన్ కాలము, కోర్టు స్టే పైన లేదా విద్యా సంవత్సరాంతం వరకు సర్వీసులో కొనసాగిన కాలము సర్వీసుగా పరిగణంపబడవు. (రూ. 13,21,23) మిగతా మొత్తం సర్వీసు పరిగణించబడుతుంది.

రెండుకంటే ఎక్కువ దఫాల ప్రభుత్వేతర, ప్రభుత్వ సర్వీసుల మధ్య అంతరాయాలు, రెండు దఫాల ప్రభుత్వేతర సర్వీసుల మధ్య అంతరాయాలు ఆటోమేటిక్‌గా కండోన్ చేయబడతాయి. (రూలు 28) సర్వీసు 33 సం॥లకు తగితే 5 సం॥ల(జి.ఓ ఎం.ఎస్. నెం. 100, ఆర్థిక, తేది ః 6-4-2010) మించకుండా మెయిటేజి ఇవ్వబడుతుంది. (రూలు 29).

**పెన్షన్ :** 10 సంవత్సరముల ఆ పైగల సర్వీసుకు మాత్రమే పెన్షన్ చెల్లిచబడుతుంది. చివరి నెల వేతనం × 1/2× అర్ధ సం॥ సర్వీసు యూనిట్లు ÷ 66 అను సూత్రం ప్రకారం పెన్షన్ నిర్ణయించబడుతుంది. పైసలెన్నున్నా పై రూపాయికి సవరించబడుతుంది. చివరి నెల వేతనం కేవలం బేసిక్ పే గా మాత్రమే పరిగణించబడుతుంది. దానికి రిటైర్మెంటు మరుసటి రోజుగల యింక్రిమెంటును కూడా చేర్చి పరిగణించాలి. 3 నెలలు, ఆపైనవున్న సర్వీసును ఒక అర్థ సం॥ యూనిటుగా పరిగణించబడుతుంది. (రూలు45).

**సర్వీసు గ్రాట్యుటి :** 10 సం॥లలోపు సర్వీసువుంటే, పెన్షన్ బదులు ఏడాది సర్వీసుకు 1 నెల వేతనం చొప్పున (రూలు 45-(1)లోని పట్టిక ప్రకారం) సర్వీసు గ్రాట్యుటీ చెల్లించబడుతుంది.

ఉగ్యోగి జీవించి ఉన్నపుడే కుటుంబ సభ్యుల జాబితాలో చేర్చి ఉన్న విధవ/విడాకుల యిచ్చిన కుమార్తె, తల్లిదండ్రుల కూడా కుటుంబ పెన్షన్‌కు అర్హుల (జి.ఓ. యం.యస్. నెం. 523 ది. 22-6-2004).

**రిటైర్మెంటు గ్రాట్యుటీ :** 5 సం॥లకు మించిన సర్వీసుతో రిటైరైన ఉద్యోగికి - (చివరినెల వేతనం + డి.ఎ.) × అర్ధ సం॥ సర్వీసు యూనిట్లు ×1/4- అను సూత్రం ప్రకారం (చివరినెల వేతనం + డి.ఎ.)కి 16.5 రెట్లు గరిష్ఠ పరిమితితో రూ. 8,00,000 రూపాయలకు మించకుండా గ్రాట్యుటీ చెల్లించబడుతుంది. గ్రాట్యుటీ మొత్తంలోని పైసలను పై రూపాయికి సవరించాలి - (రూల్ 46)

**డెత్ గ్రాట్యుటీ :** 1 సం॥లోపు సర్వీసుతో మరణిస్తే 3 సం॥ల సర్వీసు చేసినట్లు భావించి చివరి వేతనానికి 1 1/2 రెట్లు, 5 సం॥లలోపు సర్వీసుతో మరణిస్తే 9 సం॥లు సర్వీసు చేసినట్లు భావించి 4 1/2 రెట్లు, 5 సం॥ పైబడి సర్వీసుంటే 18 సం॥లు సర్వీసు చేసినట్లు భావించి 9 రెట్లు, 18 సం॥లకు మించి సర్వీసుంటే పై సూత్రం ప్రకారం డెత్ గ్రాట్యుటీ చెల్లించబడుతుంది. (రూలు-46(3)).

**గ్రాట్యుటీ - నామినేషన్ చెల్లింపు :** 1 భార్య, 2. భర్త 3 కుమారులు, 4. అవివాహితకుమార్తెలు, 5 విధవరాళ్ళయిన కుమార్తెలు, 6. తండ్రి, 7. తల్లి, 8. 18 సం॥లలోపు వయస్సు సోదరులు, 9. అవివాహిత/విధవరాళ్ళయిన అక్కచెల్లెళ్లు. 10. వివాహిత కుమార్తెలు. 11 ముందే చనిపోయిన కుమారుని సంతానం - వీరు కుటుంబ సభ్యులు. ఉద్యోగంలో చేరగానే వీరిలో ఒకరినిగాన ఎక్కువ మందిని గాని పేర్కొంటూ నామినేషన్ ఇవ్వాలి. నామినేషన్ లేకపోతే 1 నుండి 4లోని వారికి, అట్టివారు లేకపోతే 5 నుండి 11లోని వారికి సమాన వాటాల్లో చెల్లిచబడుతుంది. (రూలు46, 47). గ్రాట్యుటీ చెల్లింపు 3 నెలల మించి ఆలస్యమైతే 7%, 1 సం॥ల మించి అలస్యం అయితే 10%వడ్డీగా చెల్లించబడును.

**కుటుంబ పెన్షన్ చెల్లింపు :** నామినేషన్ అవసరంలేదు. ముందుగా భార్య/భర్తకు జీవితాంతం లేదా పునర్వివాహం వరకు, ఆ తర్వాత కుమారులకు 25 సం॥ వయస్సు వచ్చేవరకు, అటుతర్వాత కుమార్తెలకు 25 సం॥ల వయస్సు వచ్చు వరకు చెల్లించబడుతుంది. వీరిలో అర్హులు లేనప్పుడు ఉద్యోగి రిటైర్మెంటుకు ముందు లేదా తదుపరి వితంతవులైన / విడాకుల పొందిన ఆధారిత కుమార్తెలకు పునర్వివాహం అయ్యేవరకు (వితంతు కుమార్తెలకు సంతానం లేకపోతే పునర్వివాహం తర్వాత కూడా) కుటుంబ పింఛను చెల్లించబడుతుంది. ప్రాధాన్యతా క్రమంలో పైన తెలిపిన వారిలో అర్హులు లేకుంటే ఆధారిత తల్లిదండ్రులకు చెల్లించబడుతుంది. అంగవైకల్యముగల పిల్లలకు జీవితాంతము కుటుంబ పెన్షన్ చెల్లించబడుతుంది. కుటుంబ పెన్షనర్ స్వతహాగా ఉద్యోగి అయినా పెన్షనర్ అయినా, కుటుంబ పెన్షన్ పొందవచ్చు. కుటుంబ పెన్షన్‌ను సాధారణంగా ఒకే సమయంలో ఒకరికి మించి చెల్లించరు (రూలు 50) రెండు పెన్షన్లు పొందుతున్నవారికి ఒక పెన్షన్ పైన మాత్రమే డి.ఎ. చెల్లించబడుతుంది. రెండు ఫ్యామిలీ పెన్షన్ల గరిష్ఠ మొత్త రూ. 15,383/-కి మించి చెల్లించరు.

**పెన్షను దరఖాస్తు :** రిటైర్మెంటుకు 18 నెలలు ముందుగానే దరఖాస్తు చేయవచ్చు. జి.ఓ 263 ఆర్థిక, తేదీ 23.11.98 ద్వారా సులభతరం చేయబడిన ఫార్మల్ అప్లికేషన్, ఎ.బి.సి. ఫారాలు నామినేషనులు, డిక్లరేషన్లను 4 సెట్లు ఉద్యోగి కార్యాలయాధిపతికి దాఖలు చేస్తే వారే పెన్షన్ మంజూరు చేసి ఎ.జి.కి. పంపిస్తారు.

ఏంటిసి పేటరీ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ : రిటైరయ్యేనాటికి పెన్షన్, గ్రాట్యుటీ విడుదల కాకపోతే, చివరి వేతనంలో 90% ఏంటిసిపేటరీ పెన్షన్‌గా ప్రతినెల చెల్లించబడుతుంది. అట్లే గ్రాట్యుటీలో 80% చెల్లించబడుతుంది. ఏంటిసిపేటరీ ఫ్యామిలీ పెన్షన్, పెన్షన్‌లో 75% వుంటుంది. (రూలు 51).

**పెన్షన్ కన్సాలిడేషన్ :** 1.7.03 నాటి బేసిక్ పెన్షన్‌కు 30.266% డి.ఎ. రిలీఫ్‌ను, బేసిక్ పెన్షన్‌లో 16% కలుపగా వచ్చిన మొత్తము (పైరూపాయకు సవరించి) కన్సాలిడేటెడ్ పెన్షన్‌గా నిర్ణయించబడుతుంది. దీని నుండి కమ్యూటెడ్ పెన్షన్ భాగము మినహాయించబడి మిగిలినది చెల్లించబడుతుంది. జి.ఓ (పి) 248 తేది 4.10.05.

**కనీస పెన్షను :** 1) ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షను రూ. 1,975/- నుంచి రూ. 3,350/-లగా 01.07.08 నుండి పెంపుదల చేయబడినది. 2) ఆర్థిక సహాయం : ప్రస్తుతం చెల్లిస్తున్న ఆర్థిక సహాయం రు. 1,500/- నుండి రు. 3,350/-లకు పెంపుదల చేశారు. (జి.ఓ. 100, అర్థిక తేది 6-4-2010)

**బ్యాంకుల ద్వారా పెన్షను చెల్లింపు :** దాదాపు అన్ని పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల ద్వారా పెన్షన్ చెల్లించబడే సౌకర్యం 1.11.85 నుండి అమలులోనికి వచ్చింది. ఏ బ్యాంకు ద్వారా పెన్షన్ చెల్లింపు కోరేది పెన్షన్ దరఖాస్తులో పేర్కొనాలి. ట్రెజరీ ద్వారా ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటున్న వారు కూడా బ్యాంకు నుండే పెన్షన్ పొందే విధానం ప్రవేశపెట్టబడినది.

**ఉద్యోగి చనిపోయినపుడు :** ఉద్యోగి రోజులో ఏ సమయములో చనిపోయినా ఆ రోజు డ్యూటీలో ఉన్నట్లుగానే పరిగణిస్తారు ఇంక్రిమెంటు కూడా మంజూరు చేస్తారు.

## పెన్షన్ కమ్యుటేషన్

| తదుపరి పుట్టినతేదీనాటి వయస్సు | కమ్యుటేషన్ విలువ (రు.లలో) | తదుపరి పుట్టినతేదీనాటి వయస్సు | కమ్యుటేషన్ విలువ (రు.లలో) | తదుపరి పుట్టినతేదీనాటి వయస్సు | కమ్యుటేషన్ విలువ (రు.లలో) |
|---|---|---|---|---|---|
| 45 | 8.996 | 55 | 8.627 | 65 | 7.731 |
| 46 | 8.971 | 56 | 8.572 | 66 | 7.591 |
| 47 | 8.943 | 57 | 8.512 | 67 | 7.431 |
| 48 | 8.913 | 58 | 8.446 | 68 | 7.262 |
| 49 | 8.881 | 59 | 8.371 | 69 | 7.083 |
| 50 | 8.846 | 60 | 8.287 | 70 | 6.897 |
| 51 | 8.808 | 61 | 8.194 | 71 | 6.703 |
| 52 | 8.768 | 62 | 8.093 | 72 | 6.502 |
| 53 | 8.724 | 63 | 7.982 | 73 | 6.296 |
| 54 | 8.678 | 64 | 7.862 | 74 | 6.085 |

పెన్షన్‌లో 40%కు మించకుండా (పూర్తి రూపాయలలో) కమ్యుటేషన్ చేసుకొనవచ్చు. మొత్తాన్ని పైరూపాయకు సవరించాలి. దరఖాస్తు చేసిన తేదీన (నాన్ మెడికల్) లేదా వైద్య పరీక్ష తేదీన అమలులో ఉన్న కమ్యుటేషన్ విలువలు వర్తిస్తాయి. కమ్యుటేషన్ మొత్తం తీసుకొన్న తేదీ నుండి పెన్షనులో తగ్గింపు ప్రారంభమవుతుంది. కమ్యూట్ చేసిన పెన్షన్ భాగానికి కూడా డి.ఎ. లెక్కిస్తారు. పెన్షన్ ఫారాలలోనే కమ్యుటేషన్ వివరాలు పూరించాలి.

కమ్యుటేషన్ విలువ పట్టిక

**కముయటేషన్ సూత్రము :** కమ్యుటేషన్ చేయదలచిన పెన్షన్ ×12× కమ్యుటేషన్ విలువ = కమ్యుటేషన్ మొత్తము.

**వైద్య పరీక్ష :** పెన్షన్ మంజూరు కాకపోయినా, రిటైరైన ఏడాదిలోపు కమ్యుటేషన్ దరఖాస్తును కార్యాలయాధిపతికి సమర్పిస్తే వైద్య పరీక్ష అవసరం లేదు. ఏడాది దాటి దరఖాస్తు చేస్తే కమ్యుటేషన్ మొత్తం రు. 15,000/-లోపైతే జిల్లా వైద్యాధికారి నుండి, అంతకు పైనైతే మెడికల్ బోర్డ నుండి ధృవపత్రమునుపొందాలి.

కమ్యూట్ చేసిన పెన్షను తిరిగి చెల్లింపు : రిటైర్‌మెంట్‌తో పాటే కమ్యుటేషన్ జరిగితే రిటైర్‌మెంట్ తేదీ నుండి 15 సం॥ పూర్తయినప్పటి నుండి కమ్యూటేషన్ విడిగా జరిగితే, ఆ తేదీ నుండి 15 సం॥లు నిండినప్పటి నుండి కమ్యూటెడ్ పెన్షన్ భాగం తిరిగి చెల్లించబడుతుంది.

**కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ :** 1.9.2004 తరువాత నియమించబడినవారికి పైన పేర్కొన నిబంధనలు వర్తించవు. వాటి స్థానములో వచ్చిన క్రొత్త స్కీము ప్రకారము పే + డి.ఎ.ల మొత్తం పై 10% చొప్పున ఉద్యోగి జీతము నుండి ప్రతి నెల తగ్గించబడుతుంది. (జి.ఓ. 653, 654, 655 ఆర్థిక, తేది 22.9.04)